బంగారు గొలుసు

రంగనాథరావుగారు ఆగిన రైలులో హడావుడిగా ఎక్కారు. పెట్టంతా ఖాళీగా ఉండటంతో తను పడిన తొందరకు నవ్వువచ్చింది.

ఆ బోగీయే చాలా పెద్దది. రెండు బెంచీలను కలిపి ఒక గదిగా అమర్చబడివున్నది. ఆయన మౌనంగా వెళ్ళి ఒక బెంచిమీద కూర్చున్నారు. చేతిలోని సంచి బల్ల క్రిందగా పెట్టారు. కళ్ళజోడుతీసి ఒకసారి పంచె అంచుతో తుడుచుకొని మళ్ళీ పెట్టుకున్నారు.

రైలు ప్రయాణం చేద్దామనుకునేవారికి చోటు దొరికేంతవరకు దిగులుగానే వుంటుంది. అటు వంటిది పెద్ద ప్రయాణాలే అలవాటులేని రంగనాథరావుగారికి మరీ భయమేసింది. . . కూర్చోటానికే స్థలం దొరుకుతుందో లేదో అనుకున్న ఆయనకు పడుకోవటానికే ఏకంగా ఒక బెంచీ దొరకటంతో బ్రహ్మానందపడ్డారు.

కిటికీ ప్రక్కగా జేరి ఫ్లాట్‌ఫారంమీదకు ఒక్కసారి దృష్టి సారించారు. ప్లాట్‌ఫారం ఆ లైట్ల కాంతిలో వెలవెలాబోతోంది. జనం చిందర వందరగా అక్కడక్కడా వున్నారు. కొందరు ప్రయాణీకులు ఆ చలిలో గూడా ఫ్లాట్‌ఫారమ్‌మీద ముడుచుకొని పడుకొని నిద్రపోతున్నారు.

పంకా తిరుగుతుంటే మరీ చల్లగా వున్నదని పించి లేచివెళ్ళి 'ఫ్యాన్' అని వ్రాసివున్న స్విచ్‌ని పైకి నెట్టారు. తిరిగివచ్చి కూర్చొని బుజంమీదగా నున్న ఉత్తరీయాన్ని మెడచుట్టూ చుట్టుకున్నారు.

స్టేషన్‌లో గంట మ్రోగింది. ఇక 'కదులు' అన్నట్లుగా గార్డు 'విజిల్' వూదాడు. రైలు ఇంజన్ కూతకూసి బయల్దేరింది.

అదేసమయంలో ఒక యువకుడు రంగనాథరావుగారి ఎదురుబెంచీమీద త్వర త్వరగా వచ్చి కూర్చున్నాడు. పొడుగ్గా వున్నాడు. కాఫీరంగులాగుమీద తెల్లషర్టు వేసుకున్నాడు. బలిష్ఠమైన చేతికి వెడల్పయిన గడియారం అతికినట్లుగా వున్నది.

అతడు కూర్చుంటూనే చేతిలోని అందమైన అట్టగల ఇంగ్లీషు పుస్తకాన్ని ప్రక్కగా పెట్టాడు. ఒక్కసారి చొక్కా కాలర్ పట్టుకొని పైకిలాగి వదిలి పెట్టాడు. మెడ నెప్పి పుట్టినవాడు త్రిప్పినట్లుగా ఒకటి రెండుసార్లు త్రిప్పాడు. జేబులోని రుమాలతీసి మొఖం తుడుచుకున్నాడు.

సావకాశంగా కూర్చొని ప్రక్కనే పెట్టిన పుస్తకాన్ని చేతిలోకి తీసుకొని పేజీలు తిరగవేయ సాగాడు.

రంగనాథరావుగారికి అతడి వాలకంచూచి నవ్వు వచ్చింది. బండి బయల్దేరేవరకు ప్లాట్‌ఫారాన్ని 'సర్వే' చేసి బండి బయల్దేరబోయేముందు ఎక్కటం ఈ కాలం కుర్రవాళ్ళకు అలవాటేమో ననిపించింది.

ఆ కుర్రవాడిని ఆలా చూస్తుండగానే ఆయన మనస్సు తను కలవబోయే చలపతిమీదకు పోయింది!

విశాలమైన నుదురు. బట్టతల. వెడల్పైన ఎర్రటి మొఖం. చూచేవాళ్ళకు చాలా పెద్దమనిషిలా కనబడతాడు. అతడి హృదయంగూడా ఆకారంలాగానే వెన్నలాంటిది. లేకపోతే తను నోరుతెరిచి అడగ్గానే ఐదువందల రూపాయిలు ఏలాంటి వ్రాత కోతలు లేకుండానే ఎందుకిస్తాడు?

తన పెద్దకూతురు లక్ష్మి పెళ్ళి ఏదో గంతకు తగ్గ బొంతలాంటి సంబంధం ఒకటిచూచి నిర్ణయించాడు. అనుకున్న సమయానికి ఆశలు పెట్టి





వీకు సొగసైన శిరోజాలను
సమకూర్చేది అదృష్టం కాదు

'అది అదృష్టంకాదు, గాని 'కేశపోషణ' (హేర్ కేర్) క్రియజరిపేది అని తెలివైన వనితచెప్పును శిరోజాలు సొగసుగా వుండుటలో రహస్యం ఏమంటే, మీ శిరోజాలవట్ల ఎంతో శ్రద్ధవహించుటయే ఆపని మీకోసం కేష చేస్తుంది. కేషయందున్నతిరిగి పుష్టికరమొనర్చి పోషించేపదార్థములు మీ శిరోజకుదుళ్లంటాలోతుగాచొచ్చుకుపోయి వాటిని పట్టువంటి మెత్తగాను, మెరయుచూ నిజంగా సొగసుగాను వుండునట్లు చేయును. వాస్తవంగా, దివ్యమైన పరిమళంగల కేష మీ శిరోజాలకు వరప్రసాదం.

కేష

సోల్ ఏజెంట్లు మరియు
ఎగుమతి దార్లు:
ఎమ్. ఎమ్. ఖంభట్ వాలా,
అహమదాబాద్-1.
ఏజెంట్లు:
వి నరోత్తమ్ అండ్ కొ,
బొంబాయి-2

మద్రాసు ఏజెంట్లు: మెసర్సు బలభాయ్ & కంపెని, మద్రాసు. ఎగుమతి వివరాల కన్నిటికి మెసర్సు ఎం. ఎం. ఖంభట్‌వాలా అహమ్మదాబాద్ వారిని సంప్రతించండి. శ్రీకాకుళం స్టాకిస్టు: శ్రీకృష్ణ మెడికల్ & జనరల్ స్టోర్సు, పాలచెట్టు రోడ్ శ్రీకాకుళం. భీమవరం స్టాకిస్టు: మెసర్సు: గుండు అక్కిరాజు & సన్సు, భీమవరం.

బంగారు గొలుసు

కున్న డబ్బు రాకపోవటంతో పెండ్లి కొచ్చేటప్పుడు ఒక ఐదొందలు పట్టుకురా చలపతీ అని వ్రాయగానే వెంటనే పట్టుకొచ్చేశాడు! నిజంగా ఆరోజు ఆ సహాయం చేయకపోయినట్లయితే తా నెంతో ఇబ్బంది పడివుండేవాడు.

ఇప్పటికి రెండు సంవత్సరాలయింది. తా నెన్నో ప్రయత్నాలు చేశాడు. ఎప్పటికప్పుడు ఏదో అవాంతరం వస్తూనే వున్నది. పెండ్లినాటి బాకీ తీర్చలేదు. అప్పుడే లక్ష్మికి ఒక మొగపిల్లవాడు!

రంగనాథరావుగారికి నవ్వు వచ్చింది. లేచి నిలబడ్డాడు. మెడకు చుట్టుకున్న ఉత్తరీయాన్నితీసి ఉండగాచుట్టి బెంచీమీద ఒక ప్రక్కగా పెట్టారు. ఒక్కసారి ఆవులించి చిటికెవేసి తలను ఉత్తరీయం మీదకు జేర్చి నడుం వాల్చారు.

ఇంకా గాలి మొహానికి బాగా కొడుతోంది. అందుకని ప్రక్కకు తిరిగి ఆ యువకుడి మొఖంలోకి చూస్తూ పడుకున్నారు.

"ఏవూరు వెళుతున్నావు బాబూ?"

గుంటూరండీ!" అన్నాడు పుస్తకంమీది దృష్టి రంగనాథరావుగారిమీదకు మారుస్తూ.

"చదువుతున్నావా?" అన్నారు మోచేతిని తలకు పోటీగా నిలబెట్టి సగం లేచినట్లుగా పడుకొని.

"అవునండీ. . . ఏదో యింగ్లీషు నవల!"

"ఆహాం. . . . .నేననేది అదిగాదు. . . . నీవేమైనా చదువుకుంటున్నావాలేక ఉద్యోగం చేస్తున్నావా? అని!"

అతడు కొంచెం పెద్దగా నవ్వాడు

"బి యస్‌సి. చదువుతున్నానండి!"

ఇంకేదో అడగబోయి పుస్తకం చదువుతున్న అతడిని భంగపరచటం యిష్టంలేక మౌనం వహించి పూర్తిగా నడుం వాల్చి కళ్లు మూసుకున్నారు.

బెంచీమీద పడుకుంటే ఏమిటోగా వున్నది. నిద్రపోవటానికి ప్రయత్నించసాగారు.

తిరిగి చలపతి కళ్ళముందు మెదిలాడు.

"అరేయ్! రంగా! నీ వెందుకు వస్తావురా మా యింటికి?" అంటాడు వ్రాసే ప్రతి ఉత్తరంలో. తనకూ వెళ్ళాలని వుంటుంది. కాని అంతదూరం వెళ్ళాలంటే సెలవంటూ దొరకాలి. . . .అదీగాక ఒక పది రూపాయిల ఖర్చు! ఆ పదీవుంటే ఇంకో అవసరానికి కలిసివస్తాయి.

ఈ సంవత్సరం పంటలు రాగానే తరువాత తిప్పలు తరువాత అనుకుంటూ మూడొంతులు ధాన్యం అమ్మేశాడు. రెండేళ్ళబట్టీ వాడు అడగకపోతే మాత్రం తీసుకున్న తనకు మర్యాదగా వుండొద్దూ! వాడి కిది ఒక లెక్కకాకపోవచ్చు... కాని వాడిలో తన మీద గౌరవం నశించటానికి పెద్ద మొత్తమే అవుతుంది.

డబ్బు చేతిలోకి వస్తుంది అని అనుకుంటుండగానే జాబు వ్రాసేడు "నీ డబ్బు పది హేను రోజులలో పంపిస్తానురా!" అని.

వాడిదగ్గరనుండి తిరుగుటపాలోనే జాబు వచ్చింది. "నీవు రాకుండా డబ్బు మనియార్డరు ద్వారా పంపావో

అది నీకే తిరిగి జేరుతుంది మర్యాదగావచ్చి నాలుగు రోజులుండి వెళ్లు!'' అని

ఇక తనేంజేస్తాడు? బయల్దేరక తప్పలేదు.

ఒక్కసారి నడుముకున్న డబ్బుమూటను తడిమి చూచుకున్నాడు. సంతృప్తిగా శ్వాసపీల్చుకొని కదల కుండా అలాగే పడుకున్నాడు.

తరువాత కొద్ది సేపట్లోనే నిద్ర పట్టింది.

......రైలు మ్రోత చేసుకుంటూ చీకటిలో 'గీ' పెడుతున్న పొలాల మధ్యనుండి పరుగెడుతున్నది. ఆకాశం మల్లెపందిరిలా అందంగా మెరుస్తోంది ఆ గాఢ నిశీధిలో ఎదురుపడుతున్న పల్లెల లోని దీపాలు అప్పుడప్పుడు కనిపిస్తున్నయి. . . .

ఆ యువకుడు లేచి నిలబడ్డాడు చేతినున్న గడియారంలో టైం చూచుకున్నాడు. పది గంటలయింది—అంటే అప్పుడే తను ఆ బండిలో ఎక్కి రెండుగంటలయిందన్నమాట!

చిన్నగా ముందుకొచ్చి పెట్టె మొదటినుండి చివరివరకు చూచుకుంటూ వెళ్ళాడు. ఒక్కొక్క భాగంలో అసలు ప్రయాణికులే లేరు. అవతల వైపు మాత్రం ఒక భాగంలో ఎవరో కుటుబంతో విశ్రాంతిగా పడుకొనివున్నారు. ఒక బెంచి పైబెర్తు మీద ఒక కుర్రవాడు నిద్రపోతున్నాడు. పెట్టె చివర మూలగా అడుక్కుండేవాడుగాబోలు తల రెండు కాళ్ళమధ్యపెట్టుకొని ముడుచుకు కూర్చున్నాడు.

మెదలకుండా తను కూర్చున్న బెంచి దగ్గరి కొచ్చాడు. అతడు ఒక్కసారి నలువైపులా తలతిప్పి కలయచూచాడు. చటుక్కున వెలుగుతున్న పెద్ద లైటు ఆర్పి బ్లూలైటు వేశాడు. రంగనాథరావుగారికి అతి సమీపంలో నడిచి,వంగి అటు తిరిగి గాఢ నిద్రలో వున్న ఆయన మొఖంలోకి చూచాడు ఒక్కక్షణం తిరిగి మరుక్షణంలోనే రంగనాథరావుగారి నడుముకు చుట్టుకున్నధోవతి చివర డబ్బుతో గూడిన మూటను బయటకు లాగాడు దబదబా అతినిశ్శబ్దంగా ముడి విప్పాడు.

ముడివిప్పిచూస్తూనే ఆశ్చర్యపోయాడు. ఏవేవో కాగితాల మడతలున్నాయి. సాయంత్రంనుండి అతడిని వెంబడించిన శ్రమంతా వృథాఐపోతుందేమోనని పించింది. నిరాశతోగూడిన హడావుడితో అన్నీ తీసి చూచాడు. . . . ఇంతలోనే అతడి కళ్ళు మెరిసినయి. ఆ కాగితాలమధ్యలోవున్న వంద రూపాయిల నోట్లను తీసుకొని జేబులో కుక్కుకున్నాడు. ఆ కాగితాలను అలాగేవుంచి మూటకట్టి నడుముకున్న ధోవతితో ముడివేశాడు.

ప్రక్కగానున్న స్విచ్ దగ్గరికివెళ్ళి నీలంలైటు ఆర్పి పెద్దలైటు వేశాడు. తిరిగి తన మామూలు స్థలంలోకొచ్చి కూర్చొని ఒక చేత్తో ప్రక్కనపెట్టిన పుస్తకాన్ని తీసుకుంటూ, మరొకచేత్తో జేబు రుమాలు పెట్టి నుదుటిన పట్టినస్వేద బిందువులను తుడుచుకున్నాడు!

రైలు తనకేవీ తెలియనట్లుగా తన మామూలు ధోరణిలో వెళ్ళిపోతోంది. ఆ యువకుడు పుస్తకం చదువుతున్నాడన్నమాటేగాని పదే పదే పడుకొనివున్న రంగనాథరావుగారివైపే చూస్తున్నాడు.

రంగనాథరావుగారు గాఢ సుషుప్తిలో మునిగివున్నారు! . . . .

రైలు ఒక్కొక్క స్టేషను దాటుకుంటూ వెళ్ళిపోతోంది. అప్పుడే పదకొండు గంటలు దాటింది. చలి మరీ విపరీతంగా ఉన్నది. కళ్ళు చిట్లించుకొని ఆ గాఢ నిశీధిలోకి చూచినా మనకు కలిగే లాభం ఒళ్ళు గగుర్పొడుపే!

ఇంకొక అరగంటలో గుంటూరు వస్తుందనగా అతడు లేచాడు. చేతిలోని పుస్తకాన్ని జేబులో పెట్టుకున్నాడు. ఆ పెట్టెతలుపువద్దకు నడిచి చిన్నగా తలుపుతీసి రెండు చేతులతో బయటవున్న పూచలను పట్టుకొని బాగా బయటకు విరుచుకొని రెండు వైపులా చూచాడు. ఆ ఒణుకుపుట్టే చల్లగాలిని గూడా నిర్లక్ష్యంచేసి అలాగే ఆ చీకట్లోకి చూస్తూ నిలబడిపోయాడు. . . .

రంగనాథరావుగారికి మెళుకువ వచ్చింది. మెలకువ వచ్చిన తరువాత తెలిసింది ఆచెక్కబెంచీ మీద పడుకోవటమనేది ఎంత కష్టమో. బద్ధకంగా లేచి వళ్ళు విరుచుకున్నారు. ఎందుకనో తల దిమ్మెక్కింది. ఒక్కసారి పరికించి నలువైపులా చూచారు.

అకస్మాత్తుగా ఆయన కళ్ళల్లో తను పడుకోబోయేముందు ఎదురుగ్గా కూర్చున్న యువకుడు మెదిలాడు. "అరె! గుంటూరుదాకా వస్తానన్నాడే అప్పుడే దిగాడే వబ్బా?'' అనుకొని విస్తుపోయారు.

మరుక్షణంలోనే మనస్సులో ఏదో అనుమానం రేకెత్తి ఆదుర్దాగా నడుముకున్న మూటను తడిమి చూచుకున్నారు అది చేతికి తగలటంతో సంతృప్తిగా శ్వాసపీల్చుకొని "స్నేహితుడెవరైనా కనబడితే మరొక పెట్టెలోకి మారేడేమోనని! మనసుకు సర్దిచెప్పుకున్నాడు. . . . .

రైలు భీకరంగా కూసింది ముందు స్టేషన్‌కు తన రాకను తెలియబరుస్తున్నట్లుగా. గుంటూరు వీధుల్లోని దీపాలు రైల్లోపోతున్న రంగనాథరావుగారికి కనబడినయి ఆ యిళ్ళను, వెలుగుతున్న దీపాలను, వీధులను చూచి అదే గుంటూరయివుంటుందనుకున్నాడు

బండి జనంతోనిండిన ప్లాట్‌ఫారంమీద ఆగింది దూరంగావున్న గుంటూరు అన్న బోర్డును చూచి త్వరత్వరగా లేచాడు. బల్లమీదనున్న ఉత్తరీయాన్నితీసి భుజంమీద వేసుకున్నారు.

సంచీకోసరం తలవంచి క్రిందకుచూస్తూ చేతితో తడమసాగారు. తలవంచినవాడు మరి ఎత్తకుండా కళ్ళు పెద్దవి చేసుకొని చూస్తూ ఉండిపోయారు.

కళ్ళు జిగేలుమన్నయి!

ఎదురుగానున్న సీటుక్రింద తళతళలాడే బంగారు గొలుసు మెరుస్తోంది!

చటుక్కున చేతిసంచీ బయటకు లాగారు. నలువైపులా చూచారు ఎవ్వరూలేరు.

"ఎవరిదయి ఉంటుందబ్బా?'' అని అనుమానించాడు.

తను రైలు ఎక్కిన తరువాత ఆ యువకుడుతప్ప మరెవ్వరూ ఎక్కలేదు. సరిగ్గా ఆ గొలుసుపడివున్న స్థలం పై సీట్లోనే అతడు కూర్చున్నాడు. కనుక తప్పకుండా అది అతడిదే అయివుండాలి!

ఒక్కక్షణం ఆలోచించాడు.

ఇప్పుడేంచేయాలో రంగనాథరావుగారికి అర్థం కాలేదు రైల్వేగార్డునిగాని, స్టేషన్‌లోని పోలీసుల్నిగాని పిలిచి దానిని చూపిస్తే తన విధిని నిర్వర్తించినవాడౌతాడేమో ననిపించింది.

మరుక్షణంలోనే ఆ యువకుడు కళ్ళముందు కదిలాడు. విలువైన వస్తువును పోగొట్టుకున్న ఆ అనుభవంలేని లేతమొఖం తనవంకే జాలిగా చూస్తున్నట్లు అనిపించింది

ఈ రోజుల్లో ఎంతలేదన్నా ఆ గొలుసు మూడు నాలుగొందల రూపాయిలకు తక్కువ చేయదు. . . . ఎన్నాళ్ళ కష్టార్జితమో? . . . .తనకు తెలుసు ధనార్జనలోని బాధ!

ఎన్నాళ్ళబట్టో అడుగుతున్న చిట్టిచెల్లెలు కోరిక తీర్చటానికి తీసుకెళ్ళటంలేదుగదా?'' కొత్త భార్య తొలికోరికైతే అతడి హృదయం ఎంతగా విలపిస్తుంది?

రాబోయే వస్తువునిగూర్చి ఉవ్విళ్ళూరుతున్న వారి మనస్సులు అది పోయినందని తెలుసుకొని ఎంతగా బాధపడతాయి?

అతడికి తీసికెళ్ళి యిస్తేనో?

ఎక్కడున్నాడని తను వెతగ్గలడు?

ఒకవేళ అది అతనిది కాకపోతే?. . . . అతడు పారవేసుకుంటుండగా తను చూడలేదుగదా?

ఆలోచనలతో తల తిరిగింది. తలుపుదగ్గర జనం ఎక్కేందుకు ప్రయత్నిస్తున్నారు. . . . . ఏదైనా రెండో మనిషి చూచేలోగానే ఏదో నిర్ణయానికి రావాలి!

పోలీసుల్నిపిలిచి అప్పగించటంవలన ఎన్నో యిబ్బందులున్నయి. . . .ఆ యువకుడు తెలుసుకొని అక్కడికి వచ్చినా అది తనదేనని ఋజువు చేయగలిగివుండాలి! అప్పుడే తన వస్తువును తిరిగి పొందగలుగుతాడు. . . . లేక తడబడ్డాడో. . . . .అతడికి మిగిలేది కంటినీరే!

తోటి మానవుడిగా తను అతడికి చేయగలిగిన సహాయం ఒక్కటే!. . .ఆ యువకుడూ గుంటూరులోనే దిగుతానన్నాడు కాబట్టి, ఇప్పటికి బండి ఆగి కొద్ది నిముషాలే అయింది గనుక, అతడు ఎంతో దూరం వెళ్ళివుండడు. . . . .అతడిని పట్టుకోవటం అది అతడిదని ఒప్పుకొని గుర్తులు చెప్పగలిగితే యిచ్చివేయటం. . . . లేకపోతే పోలీసు స్టేషన్లో అప్పగించడం!

చటుక్కునతీసి గుప్పిటలో పెట్టుకున్నాడు. క్రిందవున్న సంచీ చేతిలోకి తీసుకున్నాడు. మరొక్క

తెలుగు పంతులు:-'ఉప్పుకప్పురంబు నొక్కపోలికనుండు' అంటే అర్థమేమిటిరా?

అబ్బాయి:- ఉప్పు, కర్పూరములు వక్కరంగును బోలియుండును. అనగా అవి రెండు నల్లగానుండునని భావమండీ!

నందుల రాధాకృష్ణమూర్తి (వేటపాలెము.)

దేశభాషావారపత్రికలలో సర్క్యులేషన్ ప్రకారం
'ఆంధ్రసచిత్రవారపత్రిక' ఐదవస్థానం ఆక్రమిస్తున్నది.

సుఖజీవిత సేవ
భారత "సిద్ధ వైద్య మహిమ" మన దేశ సిద్ధుల సాటిలేని
కీర్తికి ఒక తార్కాణము.
"మెల్ మాయిల్ మందు"
ప్రపంచములో ప్రఖ్యాతి గాంచిన మేహ, కుష్ఠురోగనివారిణి
భయంకరమైన మేహ వ్యాధివల్ల కష్టపడువారలకు పునర్జన్మమిచ్చు అద్భుత సంజీవి
మేహరోగ నివారణ మాత్ర, లేహ్యము.
డా॥ కె. టి. కృష్ణమూర్తి ఆచ్చారి & సన్సు
5/22, మేల్ మాయిల్ (P. O.) (N. A. Dt.) S. India.

మీ అందానికి మంచిదారి

మీ జీవిత విజయాలకు అందం అవసరం ఎండవేడికి యింకా యితరకారణాలవల్ల ముఖం క్రమేపి నల్లబడి, ముదిరూపువస్తుంది గ్లోరియా అనే ద్రవముయొక్క అద్భుతసౌందర్య పోషకశక్తి మీ ముఖంలోని అసహ్యమయిన ముదిరూపును పోగొట్టి ఆకర్షణీయమయిన లేతదనాన్ని తెస్తుంది మీ అందం దినాదినాభివృద్ధి అవడానికి నెలకు అరమం కొన్నిసార్లు అయినా గ్లోరియా అనే సౌందర్య పోషక ద్రవాన్ని వాడండి ముఖంమీద మొటిమలను వాటి మచ్చలను, ముడతలను, సమ్మకంగా పోగొట్టి ముఖాన్ని తెలుపుచేసి, కాంతిని, అందాన్ని తెచ్చును మొదటి పూతకే మీకు ఆశ్చర్యాన్ని కలిగించే అందాన్నియిస్తుంది ఒకసారి వాడి చూస్తే మీరెప్పుడూ విడువరు అన్నిషాపులలో దొరకును
జనితా ప్రొడక్ట్సు - ఏలూరు. (ఆంధ్ర)
దుర్గా పాసెస

పూవు మీ అదృష్టం చెప్పగలదు
మీ భవిష్యత్తులో ఏమి జరుగబోవునదిన్నీ, మీ సరియైన దర్యనుగురించిన్నీ మీరు తెలుసుకొనగోరినట్లయితే ఒక పోస్టు కార్డుపైన మీకు యిష్టమగు ఒక పుష్పము పేరున్నూ, మీరు వ్రాయు తేది, వేళ వివరములున్నూ, మీ సరియైన చిరునామాయున్ను వెంటనే వ్రాసి పంపండి.
జ్యోతిష శాస్త్రములోని రహస్య గణితము మూలముగా మేము గుణించి, మీరు కార్డువ్రాసిన తేదీలగాయతు 12 మాసములలోను మీయొక్క అదృష్టము, లాభనష్టములు, జీవితమార్గము, ఏ వ్యవహారములో మీకు జయముకలుగునో, మీ ఉద్యోగం విషయంలో మంచిచెడ్డలు, మార్పులు, ఆరోగ్యవిషయము, పరదేశగమనము, తీర్థయాత్రలు, వివాహము, స్త్రీసుఖము, సంతానము, నిధినిక్షేపములు, లాటరీ, అకస్మాద్ద్రవ్యలాభము మొదలగు వానినిగురించి స్పష్టముగా మాసవారీగా వ్రాసి రు. 1-4-0 లకు మాత్రమే వి. పి. గా పంపగలము. (వి. పి. చార్జిలు ప్రత్యేకం) దుష్టగ్రహము లేవయినా వున్న యెడల శాంతిచేయు విధానంకూడా తెలుపగలము. వివరములు మా పూచీపైనపంపబడును. మేము పంపిన భోగట్టా మీకు తృప్తిగా నుండనియెడల పైకము వాపసు చేయబడును. ఒకసారి పరీక్షించి చూడుడు. మీ అడ్రసు ఇంగ్లీషులో వ్రాయండి.
Pt DevDutt Shastri, Raj Jyotishi (WP 13) Jullundur City.

బంగారుగొలుసు

సారి అనుమానంగా పెట్టెలో నలుమూలలాచూచి క్రిందకు దిగటానికి ఉపక్రమించారు.

ప్లాట్‌ఫారం అంతా జనంతో హడావుడిగా వున్నది. ఆడ మొగ విచక్షణ లేకుండా జనం తోసుకుంటూ, పోతున్నారు. పోర్టర్లు హడావుడిగా సామాన్లు మోసుకుంటూ నడుస్తున్నారు.

ప్లాట్‌ఫారంమీద రంగనాధరావుగారు మునికాళ్ళమీద నిలబడి చూపందినంతవరకు నలుమూలలా చూచారు. కాని ఆ తెల్లచొక్కా పొడుగాటి యువకుడు ఆయన దృష్టిలో పడలేదు!

ఇక ఆలస్యం చేయకుండా ఆయన వడివడిగా నడిచాడు జాగ్రత్తగా ఆ గుంపులలో సందు చేసుకొని పరీక్షిస్తూ ఆయన ఆశ నిరాశఅయింది. రెండు సార్లు ఆ ప్లాట్‌ఫారంమీద అటునుండి యిటువరకు తిరిగినా అతడు కనబడలేదు. తరువాత ఒకటి, రెండు, నంబరు ప్లాట్‌ఫారాలు గూడా తిరిగాడు.

ఆయన ప్రయత్నమంతా విఫలమయింది!

చివరికి నిట్టూర్పు విడిచాడు. తను చేయగలిగిన ప్రయత్నమంతా చేశాడు. ఇక అతడి ఖర్మ!

ప్లాట్‌ఫారంమీద తను దిగిన బండి వెళ్ళిపోబోతోంది రంగనాధరావుగారు తలవంచుకొని ఆఫీసు వైపుకు దిన్నగా నడక సాగించారు

అలా చూసుకుంటూ, పోతున్న ఆయనకు కాఫీ ఫలహారశాల అన్న బోర్డు బారు లైట్ల వెలుగులో జనంతో నిండిన హాలు కనబడ్డాయి. తిరిగి ఆయనలో "ఒకవేళ అతడక్కడ ఉన్నాడేమోననే!" ఆశ మొలకెత్తింది.

"అయినా చూద్దాం!" అనుకుంటూ అటువైపు నడిచి హాలులో కాలు పెట్టాడు. నలువైపులా ఆత్రంగా కళ్ళు పెద్దవి చేసుకొని చూచారు.

ఎడమచేతిమూలగా కాఫీ త్రాగుతూ కూర్చున్న ఆ యువకుడు కంటబడేటప్పటికి తన సొమ్మేపోయి దొరికినంత సంతోషపడ్డారు రంగనాధరావుగారు! ఆ ఎంత [illegible] నోట మాట పెగల్లేదు. చేయెత్తి పిలవబోయా[illegible]

ఆ యువకుడు రంగనాధరావుగారిని చూస్తూనే గతుక్కుమన్నాడు. గుండెలు దడదడ లాడినయి. తను ఆయన డబ్బు తీసుకున్నట్లుగా పసిగట్టలేదుగదా అనుకున్నాడు. త్రాగుతున్న కాఫీని అలాగే వదిలి జేబులోని చేతిరుమాలను తీసి మొఖం తుడుచుకుంటున్నట్లుగా అడ్డుపెట్టుకొని వెనుకవైపు ద్వారంగుండా వడి వడిగా బయటకు నడిచాడు. రంగనాధరావుగారు అతడి నడవడికి తికమకపడ్డారు. పిలుద్దామంటే పేరు తెలియదాయె! అతడిపేరు తెలుసుకునేందుకు విచారించారు.

ఒకటి రెండుసార్లు అప్పటికీ "అబ్బాయి!" అని పిల్చారు.

కాని అతడు వినిపించుకోలేదు . . . . అతడు అలాగే తలవంచుకొని వడివడిగా నడుస్తున్నాడు.

రంగనాధరావుగారు చేసేదేమీలేక హెచ్చువేగంతో నడక సాగించారు.

ముందు ఆ యువకుడు!

వెనుక రంగనాధరావుగారు!

క్రీనీడదాటుతూ ఆ యువకుడు అనుమానంగా వెనుదిరిగి చూచాడు!

రంగనాథరావుగారు కూడా వస్తుండటం చూచి, తనలోని అనుమానాన్ని ధృవపరుచుకొని మరింత భీతి జెందాడు! తను చేసినపని ఆయన తెలుసుకున్నాడనటంలో ఇంకేలాటి అనుమానమూలేదు. . . . ఇక ఆయననుండి తను తప్పుకోవటం చాలాకష్టం! కాళ్ళు తడబడుతున్నా అలాగే రంగనాథరావుగారి పిలుపులు తనని కాదన్నట్లుగా వెళుతున్నాడు.

ఆ యిద్దరూ స్టేషన్లోని ప్లాట్‌ఫారాలన్నీ తిరిగారు. అత డెటు వెళ్ళినా రంగనాథరావుగారు వదిలిపెట్టకుండా తిరుగుతూనే వున్నారు. కాని ఆ యువకుడు ఎందుకలా గమ్యంలేకుండా తిరుగుతున్నాడో అర్థం కావటంలేదు ఎంత ఆలోచించినా రంగనాథరావుగారికి.

ఆ ముసలాయన తనని వదిలిపెట్టేట్లు లేడని మనస్సులో గొణుక్కుంటూ పట్టాలవెంటబడి స్టేషన్ బయటకు నడిచాడు.

రంగనాథరావుగారు మరింత వేగం హెచ్చించి అతడిని కలుసుకున్నారు.

“అబ్బాయి! పిలుస్తున్నా ఎందుకలా వెళ్ళిపోతావు?

అతడు చేసేదేమీలేక ఆగాడు గుండె దిటువు చేసుకొని “మీరు నన్ను పిలుస్తున్నారా? . . .నేనొక వ్యక్తికోసరం ఆదుర్దాగా తిరుగుతున్నాను. . . . . అతడు కనబడలేదు!” ఏమీ తెలియనట్లుగా మొఖం పెట్టి అన్నాడు.

“ఓహో!” అన్నారు రంగనాథరావుగారు. “ఇటు చూడబ్బాయి . . . . నీవేగదూ నా ఎదురుగ్గా కూర్చున్నది ?”

అతడిగుండె గతుక్కుమన్నది.

చెయ్యి అప్రయత్నంగా జేబులోకిపోయింది జేబులో మడిచివున్న కత్తిని చేతివేళ్ళు తడిమినయి!

“మీరు కుర్రవాళ్ళు. మీకేంతెలుసు దేనికయినా అనుభవం వుండాలి. . . . ప్రయాణాలల్లో మరీనయ్యా . . . . నేను కాబట్టి సరిపోయింది. . . . మరెవరన్నా అయితేనా” చెబుతున్నారు రంగనాథరావుగారు మందలిస్తున్నట్లుగా తీక్షణంగా.

అతడికి ఆ మాటలే తేళ్ళుజెర్రులై వంటిమీద పాకుతున్నట్లనిపిస్తోంది

రంగనాథరావుగారు నవ్వారు “మీ కుర్రవాళ్ళ సంగతి నాకు తెలుసులేవయ్యా! . . . అబ్బాయి, చేసిన పనిని సమర్థించుకో ప్రయత్నించినా ఒప్పుకుండేదిలేదు! . . .లన్నారు అంటూనే పక్క జేబులోనుండి బంగారు గొలుసు బయటకు తీశారు. “ఇదేమిటి తెలుసా ? . . . . . అన్నారు గుప్పిట ముడుస్తూ.

“తెలియదు!”

“నీవు చిన్నవాడివి. . . . . దీనివిలువ కొన్ని వందలు వుంటుంది . . . ఒక బంగారుగొలుసు నాయినా యిది!”

ఆ యువకుడు ఒక్కసారిగా ఉలిక్కిపడ్డాడు. శరీరానికి చెమట ఎట్టింది అయితే యీ ముసలాయన సాయంత్రం పెళ్ళిగుంపులో కొట్టేసిన గొలుసును గూడా పసిగట్టాడన్నమాట! తన దురదృష్టంకొద్దీ అది జారిపోయింది కాఫీ త్రాగుతూ చూచుకుంటే అది కనబడలేదు. ఎక్కడ పోయిందా అని తికమక పడుతున్నాడు.

ఆ వస్తువే రంగనాథరావుగారి చేతిలోవున్న దనుకున్నప్పుడు శరీరాన్ని ఒణుకు వూపింది.

తప్పుచేసిన మానవుడి మనస్తత్వమే వేరుగా వుంటుంది. తరువాత దానికి సంబంధించిన సంఘటన ఏది జరిగినా తన తప్పు బయటపడుతున్నట్లే గిలగిలాడుతాడు. అలాగేవుంది అప్పుడు ఆ యువకుడి పరిస్థితి!

ఇక ఏలాంటి అనుమానమూలేదు తన సొమ్ము తీసుకున్న సంగతే తెలుసుకోవటం కాకుండా, ఆ గొలుసు సంగతి గూడా పసిగట్టేశాడు, ఆ ముసలాయన అనుకున్నాడు భారంగా. హృదయం భయంతో మూలిగింది. జేబులోని చేతిపిడికిలిలో కత్తి బలంగా యిరుక్కుంది

“ఎందుకని అలా ఆశ్చర్యపోతావు ? . . . . నోటమాట పెగలటంలేదా? . . .అవును ఎవరికయినా అలాగే వుంటుంది విలువైన వస్తువుని పోగొట్టుకొని తిరిగి సంపాదించుకోగలిగితే. . . . .ఎవరైనా అంతే బాబూ! ఎవరైనా అంతే!” రంగనాథరావుగారి కళ్ళలో తానొక మంచిపని చేశాననే తృప్తి వెలుగుతున్నది.

ప్రతి మానవుడు ఎందుకలా ప్రవర్తించడు? అసలు అలా ప్రవర్తిస్తే లోకంలో అశాంతికి స్థానమే వుండదు. . . .

యువకుడు బెరుకు బెరుకుగా నలువైపులా చూచాడు.

అప్పుడే వారిద్దరిచుట్టూ వింతగా చూస్తూ యిద్దరు ముగ్గురు జేరారు

అనుకోకుండా ఆ యువకుడికి ఆ చుట్టూవున్న మనుష్యుల్ని చూచేటప్పటికి కొద్దిగా చమట పట్టింది! తాను తనకు తెలియకుండానే ఇనుపకటకటాలవెనుక ఇరుక్కుపోతున్నట్లుగా ఫీలయ్యాడు.

మెదలకుండా ఆ గొలుసు ‘నాదే’ అని చెప్పి తీసుకు వెళదామా అనిపించింది. కాని ఆ ముసలాయన నాటకమాడుతున్నాడేమోననే అనుమానమూ అతడిలో వున్నది తను, “నాదే” అంటే ఆయన తనుపెళ్ళివారి గుంపులో దొంగిలించినట్లుగా ఒకవిధంగా నిరూపించినట్లే అవుతుంది . . ఆయనెవరో తనకు బాగా తెలియదు!

ఇప్పుడు కత్తితో ఆయనను భయపెట్టటానికయినా చుట్టూ జనం మూగుతున్నారు.

ఎటూ నిశ్చయించుకోలేని అయోమయంలోపడి యిట్టే మురిపించి జారిపోతున్న ఆ వస్తువును చూచి విచారించాడు

“ఏంబాబు! నీదే అనవయ్యా! గుర్తులు చెప్పు ఇచ్చేస్తాను అనవసరంగా పోలీసులదగ్గరికి వెళ్ళవల్సివస్తుంది !”

ఆ యువకుడు ఒక్కక్షణం మౌనం వహించి తిరిగి చటుక్కున అన్నాడు “అది నాదికాదు! నే నేమీ పోగొట్టుకోలేదు!” కళ్ళు మూసుకున్నాడు బలంగా.

రంగనాథరావుగారికి నోటివెంట మాటరాలేదు. అప్రతిభుడై చలనరహితంగా ఆ లా గే నిలబడిపోయాడు!

“నిజంగానా ? . . . . నిజంగా నీదికాదా ?... మరి నాఎదుట నీవుగాక మరెవ్వరూ కూర్చోలేదే? ... నీదిగాక మరెవ్వరిదై ఉంటుంది ?”

యువకుడు తీక్షణంగా చూచాడు ఆయన “నా ఎదుట నీవు తప్ప మరెవ్వరూ కూర్చోలేదు .. అటువంటప్పుడు నావద్దనున్న ఐదువందలు మరెవ్వరు దొంగిలిస్తారు?” అంటున్నట్లుగా భావించాడు.

ఆయన ఐదువందల సంగతి గూడా బయటపెట్టేటంతవరకు గూడా తనను బయటకు పోనిచ్చేటట్లుగాలేడు అనుకొని మరింతగా విసుక్కున్నాడు.

ఈ రోజు ఎవరిమొఖం చూస్తూ తాను బయల్దేరాడో ?

తన ప్రథమ కర్తవ్యం ఈ వూబిలోనుండి ఎంత త్వరగా బయటపడితే అంత మంచిది !

ఆ యువకుడు గుండె దిటువు చేసుకున్నాడు. ఒక్కసారి కళ్ళు మూసుకొని తెరిచాడు. నలువైపులా నిశితంగా పరిశీలించాడు. ఒక్కొక్క అడుగే అతి భయంగా, భారంగా, బరువుగా రంగనాథరావుగారి వైపు వేయసాగాడు.

అతడికళ్ళు ఎర్రబడినయి. మొఖంలో భీకరత్వం కొట్టొచ్చినట్లుగా కనిపిస్తోంది

రంగనాథరావుగారు అతడి వాలకంచూచి చలించి ఒక్క అడుగు వెనక్కువేశారు.

ఆ యువకుడు రంగనాథరావుగారిముందుకు వచ్చి ఆయన కళ్ళలోకి చూస్తూ నిలబడ్డాడు. “మీరే గదూ నా ఎదుట బెంచీమీదపడుకుంది.. ..పుస్తకం చదువుకుంటూ, చదువుకుంటూ క్రిందకు చూచాను. ఈ ఐదువందల రూపాయలు క్రిందపడి గాలికి ఎగురుతున్నయి మీవే అనుకుంటాను తీసుకోండి! అంటూ జేబులోనుండి తీసిన నోట్లు ఆయన చేతిలో కుక్కి వెనుదిరిగి అతిరయంగా వడివడిగా నడుస్తూ దూసుకుపోయాడు. రంగనాథరావుగారు విగ్రహంలా నిలబడిపోయారు

భద్రంగా మూటగట్టి నడుముకు కట్టుకున్న ఐదువందలు క్రింద గాలికి ఎగరటమేమిటి?

హడావుడిగా మూటవిప్పి చూచుకున్నాడు ఐదువందలులేవు గుండె అతివేగంగా కొట్టుకుంది! అర్థరహితంగా విలపించింది.

రంగనాథరావుగారికి తల తిరిగిపోయింది. ఆ మైకంలోనే గొణుక్కున్నాడు. “తాను పోగొట్టుకొని తిరిగి పొందిన ఐదువందలు కష్టార్జితంగనుకనే తిరిగి తనకు దక్కినయి ! అంతకంటె తనకు కావాల్సిందేమీలేదు . . తా నెంత అదృష్టవంతుడు. ఇంకా నయం ఆ ఐదువందలు ఇంకెవరికంటైనా పడలేదు! ఆ యువకుడు మంచివాడు కాబట్టి సరిపోయింది. . . . .తనవి తనకిచ్చాడు!

ఆ పరిసరాలే మర్చిపోయాడు. తానెందుకు అక్కడికి వచ్చిందిగూడా గుర్తులేని జ్ఞానశూన్యుడయ్యాడు. ఆనందం పరవళ్ళు తొక్కుతుండగా చేతులెత్తి కనబడకుండా వెళ్ళిపోయిన ఆ యువకుడికి నమస్కరించాడు!

నిజంగా అతడే నిజమైన మానవుడంటే!

తనదికానివిలువైన వస్తువును ‘తనదికాదు’ అన్నాడు!

మరెవ్వరివో దొరికిన ఐదువందలు తిరిగి యిచ్చాడు.

ఈ రోజుల్లో ఆలాంటి వ్యక్తులు వుండటమనేది చాలా అరుదు. నిజంగా అతడొక భగవంతుడే! తిరిగి పదేపదే అతడికి నమస్కరించాడు.

ఆ డబ్బును భద్రంగా జేబులో పెట్టుకున్నాడు. ఆ గొలుసును చేతితో ఆలాగే పట్టుకొని పోలీసు స్టేషన్ ఎటువైపుగా వున్నదో కనుక్కునేందుకుగాను లైట్లు వెలుగుతున్న ఆఫీసువైపు నడవసాగాడు!

కాని అప్పటికి ఇప్పటికి ఆయనకి అంతుపట్టని ప్రశ్న ఒక్కటే!—భద్రంగా కాగితాలు నడుమ పెట్టి మూటకట్టి నడుముకు కట్టుకున్న ఆ ఐదువందలు, ఆ మూట కదలకుండా వుండగా, క్రింద ఎలా ఎగురుతూ ఆ యువకుడికి కనబడినయి?! ★